అంతా అయ్యాక అఖర్ని జ్ఞాపక మొచ్చింది :

# ....దాడీవాలాలకి ద్వారిమాట

# తోట : పేట

గొల్లపల్లి
వెంకటేశ్వరరావు

★

త్రోట. తోటంటే—పళ్ళతోటో, పూల తోటో అనుకుంటారు. అన్నీ కలసిన అందమైన తోటొకప్పుడు. ఇప్పుడు అదో అందమైన చిన్న పల్లె.

తోట ఊరైనా తోట అనే పేరింకా మాసిపోలేదు. చింత చచ్చినా పులుపు చావదుగా! చిన్న చిన్న పొదలు మొక్కలు నశించినా కొన్ని వృక్షాలుమాత్రం వృద్ధాప్యంలో ఊగులాడుతున్నాయింకా, పూర్వపుటందము స్ఫురణకు తెస్తూ. పాపి చిరాయు అన్నట్లు పూర్వం కంచెగా నాటిన బ్రహ్మజెముడు డొంకలు రెండు మూడుచోట్ల చచ్చేది చస్తోన్నా మొలిచేది మొలుస్తూనే ఉంది రావణాసురుడి తలల్లా!

తోటలో ఇంకా—బరువెక్కిన కుండనాలు దిగజారుతున్నా కుల్లకులాభిమానంమాత్రం నశించలేదు. మొన్న తోటేశాకకి మాలమాదిగలు రామమందిరానికి రాపదర్శనంకోసం వస్తే ససేమిరా అంటో అటకాయించారు. కాని ఆ హిందువులే సాహేబుల సన్మానాలకు, బీబీల నాట్యాలకు ప్రాధాన్యమిస్తారు సీతాకళ్యాణం కాలక్షేపాలో. పొరుగింటి పుల్లకూర రుచిగా! వచ్చిన వాళ్ళనల్లా దేవుణ్ణి చేసేసి సాయిబాబా, కుసుమ హరనాధ్ భజనమూలాలు కొందరు. నేతిబీరకాయన్నట్లు సత్సంగులు, పాకిస్తానీలు మహావృక్షాలు నరకి మతపిచ్చతోటి, మంకుపట్టుతోటి మకాం చేశారు. లోలోపల ఎన్ని రగులుకుంటోన్నా, పైకిమాత్రం ఇరుగుపొరుగు అంటో ఇదిగానే ఉంటున్నారింతవరకు.

కాని ఒకనాడు — కాపులు కాపుకాపుమన కుంటూనే క్రాస్ స్టేఫ్ పుచ్చుకు కరీమ్ సాహేబు, లింగులగోలుసుచ్చుకు మిస్టర్ గూస్ (గంగులల్లాగూస్ అయాడులెండి మతంపుచ్చుకొన్నాక) వెనకాతే కాల్లీడ్చుకుంటో కరణం కామరాజు తోటలో ప్రవేశించారు. ప్రవేశించడమేమిటి సాహేబులిద్దరే గోలుసు సాగదిస్తున్నారు. ఇదంతా చూచి ఇరుగుపొరుగు హిందువులక్కడికి పోగై "ఎప్పుడూలేంది ఇప్పుడెందుకూ" అన్నారు. గంగులు కన్ను గీటాడు కరీమ్‌కి. చూసుకోనా తడాకా అని క్రాస్ స్టేఫ్ పైకెత్తి మా కులం వేరు. మీ మతం వేరు. మీతో ఉంటే మా మతం మంటగలుస్తుంది. మళ్లీ మాట్లాడితే క్రాస్ స్టేఫ్ చూడగానే "కిరస్తానీవాళ్ల పాలనలో లేని మతాభిమానిం ఇప్పుడు బకేసుకొచ్చింది పాపల. ఇంతకీ, మా నంబాచారువంటివాళ్లు మీకు వెనకాతే తాళం వేయబట్టి తొండ ముదిరి ఊసరవిల్లయింది. సరే, అన్నిటికీ ఆ కరణం కామరాజే ఉన్నాడు మన స్థానే. మనమెందుకిక్కడ" అంటో ఎవరింటికి వారు పలాయనమంత్రం పఠించారు.

కరణం కామరాజు కొలత పూర్తిచేస్కు కొంపకి పోయాడు. ఈశాన్యమూల నున్న ఇస్మయిల్ సాహేబు, నైరుతిమూలనున్న నూగుసాహేబు చుట్టూ ప్రహారీ తీసేశారతుగా. ఒకరింటికి మరొకరెళ్లాలంటేమాత్రం దారిలేదు. తోట తిరిగి వెళ్ళాలంటే తోటలో మిగిలున్న బ్రహ్మజెముడు డొంకలు రెండూ చెరో సాహేబుకి సంక్రమించాయి. అంతా అయాక అఖర్ని జ్ఞాపకమొచ్చిందా దాడీవాలాలకి దారిమాట.

ఇద్దరూ కూడబలుక్కు హిందువుల్ని "మా రెండిళ్ళకి మార్గం ఇవ్వా"లన్నారు. "తోట పేలికల క్రింద పేటలు చేశారు. మేం దారివ్వం పొండ"న్నారు. ముందాలోచన లేనందుకు నొచ్చుకుంటూ ఎవరిస్థానాల కేసి వాళ్లు సాగిపోతున్నారు ప్రస్తుతంలో!

* ఆంధ్రవాణి